## ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు



బౌద్ధనగర్‌లో పర్యటిస్తున్న పద్మారావు



తార్నాకలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న పద్మారావు



మెట్టుగూడలో ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ రాసూరి సునీత



ఓటు హక్కును వినియోగించుకున్న బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ




ఎమ్‌సీహెచ్ క్వార్టర్స్‌లో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర నోడల్ అధికారి శైలజ.చిత్రంలో సిటీ నోడల్ అధికారి రాజేందర్, డీపీఓ శ్రీనాథ్, తదితరులు



అడ్డగుట్టలో ఓటు హక్కును విని యోగించుకున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి దంపతులు



విజయపురి కాలనీలో ఓటు వేసిన బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి రాజేష్ గౌడ్



సితాఫల్‌మండిలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ సామల హేమ

ఓటు వేసిన ఆటో కార్మికురాలు





ఓటు వేసేందుకు పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు



సీతాఫల్‌మండిలో ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు

# ముగిసిన పోలింగ్

- సేవలందించిన వలంటీర్లు
- మధ్యాహ్నం వరకు మందకొడిగా పోలింగ్
- 3 తరువాత పుంజుకున్న ఓటింగ్

**223 పోలింగ్ కేంద్రాలు ● విధుల్లో 4279 మంది సిబ్బంది**

సికింద్రాబాద్/ఉస్మానియా వర్సిటీ/అడ్డగుట్ట, నవంబర్ 30: సికింద్రాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు మందకొడిగా కొనసాగింది. మధ్యాహ్నం 3 ప్రాంతం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా తరలివచ్చారు.పోలింగ్ బూత్‌ల సమీపంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, వలంటీర్లు, వివిధ పార్టీలకు చెందిన బూత్ మెంబర్లు పోలింగ్ స్లిప్పుల కౌంటర్లు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2,56,555 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 1,29,144, మహిళలు 1,27,392, ఇతరులు 19 మంది ఓటర్లు ఉన్నారు. ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో 5 మున్సిపల్ డివిజన్‌లు అడ్డగుట్ట, సీతాఫల్ మండి, మెట్టుగూడ, బౌద్ధనగర్, తార్నాక ఉన్నాయి.

**సమస్యాత్మక బూత్‌లలో సజావుగా ఓటింగ్**

నియోజకవర్గంలోని 19 కేంద్రాల్లో 68 సమస్యాత్మక బూత్‌లను అధికారులను గుర్తించారు. ఆయా కేంద్రాలలో పోలింగ్ సజావుగా కొనసాగిందని సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి ఎల్లారెడ్డి అధికారులు తెలిపారు.

**పోలింగ్ బూత్‌ల వద్ద అన్నీ ఏర్పాట్లు**

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఓటర్ల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు వృద్ధులకు వీల్‌చైర్లు, తాగునీటి సదుపాయం కల్పించారు. అలాగే, అత్యవసర పరిస్థితులలో వైద్యసేవలను ఏర్పాటు చేశారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ రాజు, వారాసిగూడ ఇన్‌స్పెక్టర్ శంకర్‌లు భద్రతను పర్యవేక్షించారు. నియోజకవర్గ పోలింగ్ బూత్‌లను ఏసీపీ జైపాల్‌రెడితో పాటు ఇన్‌స్పెక్టర్‌లు పరిశీలించారు.

**ఓటింగ్ సరళిని పరిశీలన**

అడ్డగుట్ట, మెట్టుగూడ డివిజన్‌ల పరిధిలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నోడల్ అధికారిణి శైలజ, హైద్రాబాద్ సిటీ నోడల్ అధికారి రాజేందర్‌లు తుకారాంగేట్ ఎమ్‌సీహెచ్ క్వార్టర్స్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వీరితో పాటు సికింద్రాబాద్ సర్కిల్ యూసీడీ విభాగం డీపీఓ శ్రీనాథ్, సీఓ ఉమా పాల్గొన్నారు.
- అడ్డగుట్టలో కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ దంపతులు, మెట్టుగూడలో కార్పొరేటర్ రాసూరి సునీత ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- మెట్టుగూడ విజయపురి కాలనీలో బీఆర్ఎస్ నగర సంయుక్త కార్యదర్శి గుండవేణి రాజేష్ గౌడ్(పెద్దన్న) సీనియర్ సిటిజన్స్‌కు, ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను అందజేశారు.

### సికింద్రాబాద్ నియోజకవర్గంలో.. 45.1 శాతం పోలింగ్

సికింద్రాబాద్, నవంబర్ 30: సికింద్రాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు మందకొడిగా కొనసాగింది. ఆ తరువాత 3 నుంచి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా తరలివచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మధ్యాహ్నం వరకు కేవలం 26.1 శాతం మేర జరిగింది. ఆ తరువాత ఓటింగ్ పుంజుకున్నది. సాయంత్రం 5 గంటల వరకు నియోజకవర్గంలోని 223 పోలింగ్ బూత్‌లలో 45.1 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు.




మెట్టుగూడలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేయడానికి క్యూలో ఉన్న ఓటర్లు







సికింద్రాబాద్ నియోజకవర్గంలో వృద్ధులను వీల్‌చైర్‌లో తీసుకెళ్లి ఓటు వేయిస్తున్న వలంటీర్లు



మొదటిసారి ఓటు వేసిన ఆనందంలో యువకులు



సికింద్రాబాద్‌లోని సీతాఫల్‌మండిలో..



ఓటర్లకు స్లిప్పులు అందజేస్తున్న పోలింగ్ బూత్ సభ్యులు



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి